
# ఖైరతాబాద్‌లో స్పీడ్ తగ్గిన కారు



హైదరాబాద్ వార్త

ప్రచారానికి స్పందన కరవు.. బిఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ పాదయాత్రలకు, సమావేశాలకు ప్రజల నుంచి స్పందన లేకపోవడంతో వెల వెలబోతున్నాయి. పలువురు కార్పొరేటర్లు సైతం మీదికి ప్రచారంలో కనపడుతున్నా ఆతర్వాత ఎమ్మెల్యేని పట్టించుకోవడం లేదు. ఎవరైనా అగ్రనాయకులు నియోజకవర్గానికి వస్తే అలా కనిపించి ఇలా వెళ్ళిపోతున్నారు. దీంతో జనం నుంచి స్పందన లేకపోవడంతో కొంత మంది దళారులను రంగంలోకి దించి ప్రచారం కోసం ఒక్కొక్కరికి 500 నుంచి 1000 ఇచ్చి ఎన్నికల ప్రచారానికి తీసుకు వస్తున్నారు. ఈ నెల 30న ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల ప్రచారంలో దూసుకు వెళ్ళాల్సి ఉండగా ఏమాత్రం ఉత్సాహం కార్యకర్తల్లో కనిపించడంలేదు. దీంతో దానం గెలువడం అంత సులభం కాదని పలువురు పేర్కొంటున్నారు.



**బిఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు ఎదురీత**

**ఒంటెద్దు పోకడలు, భజనపరుల తీరుతో తిప్పలు**

**కాలనీలు, బస్తీల్లో తీవ్రమైన వ్యతిరేకత**

**ప్రశ్నించిన వారిపై అనుచరులతో భౌతిక దాడులు**

హైదరాబాద్, నవంబరు 15 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ నియోజకవర్గంలో అత్యంత కీలకమైన ఖైరతాబాద్ నియోజక వర్గంలో ఎన్నికలు వేడెక్కాయి. ఖైరతాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ ఒంటెద్దు పోకడలు, భజన పరుల వ్యవహార శైలితో కారు స్పీడ్ తగ్గిందా అంటే ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తే నిజమని అనిపిస్తుంది. తానే గెలుస్తాననే అతి ధీమాతోపాటు నాయకులు, కార్యకర్తల్లో సమన్వయం లోపం గ్రూపు తగాదాలతో దానం ఎదురీదుతు న్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఖైరతాబాద్ నియోజకవర్గలో బిఆర్ఆర్ ఎస్ క్రమక్రమంగా పట్టు కోల్పోతోందని ప్రచారం జరుగుతోంది. దీంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న నాయకులు, కార్యకర్తలు ఇతర పార్టీల వైపు చూస్తు న్నారు. గతంలో ఇక్కడ గెలిచిన విధంగా అంత సులువుగా ఈ సారి దానం గెలవడం కష్టమని, ఇక్కడ నెలకొన్న పరిస్థితులను బట్టి చూస్తే అర్థమవుతోంది. అయితే ఇక్కడ దివంగత నేత మాజీ సిఎల్పీ నాయకుడు పిజెఆర్ కుమార్తె విజయారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా, బిజెపి అభ్యర్తిగా చింతల రాంచంద్రారెడ్డి పోటీచేస్తుండడంతో ఇక్కడ గట్టి పోటీ నెలకొంది. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత దానం నాగేందర్ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమి లేదని, ఎక్కువగా భూకబ్జాలకు పాల్పడటంతో పాటు, దళితబంధు, డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో తన అనుచరులకే అధికప్రాధా న్యత ఇచ్చి ప్రజల కష్టాలు పట్టించుకోలేదని ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు. ఎవరైనా దానంను స్థానికులు విమర్శిస్తే తన అనుచరులతో బౌతిక దాడు లకు పాల్పడుతూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు తెలుస్తోంది.

**కొంప ముంచుతున్న భజన పరులు..** దానం నాగేందర్ చుట్టూ కొందరు భజ నపరులు చేరి పార్టీ కోసం పాటుపడిన వారిని దగ్గరికి రానివ్వకుండా ఆయనకు లేనిపోనివి చెప్పి అభ్యర్థిని పక్కదారి పట్టిస్తున్నారు. తమకు నియోజకర్గంలో మంచి పట్టుఉందని, తాము చెబితే మైనారిటీలతోపాటు సెటి లర్లు, యువకుల ఓట్లు పార్టీకి పడుతాయని చెప్పి పెద్ద మొత్తంలో సోమ్ము చేసుకుంటున్నారని పలువురు పేర్కొంటున్నారు. కార్యకర్తలను, ప్రజల్లో మంచి పట్టుఉన్న సీనియర్ నాయకులను దానం వద్దకు చేరకుండా ఉండేం దుకు తమ జిమ్మిక్కులతో దానంని బురుడీ కొట్టిస్తూ భజన పరుల బ్యాచ్ హాల్‌చల్ చేస్తుంది.

**పిజెఆర్ ఓటు బ్యాంకుతో కష్టమే..** ఖైరతాబాద్ నియోజకవర్గంలో దివం గత పి.జనార్ధన్‌రెడ్డికి ఇప్పటికీ కొంత ఓటుబ్యాంకు ఉందనే నానుడి ఉంది. ఈనేపథ్యంలో ఇక్కడ ఆయనకుమార్తె విజయారెడ్డి కాంగ్రెస్‌నుంచి బరిలో నిలవడం కూడా దానం నాగేందర్‌కు నష్టం చేకూర్చుతుందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

## యూనివర్సిటీల సమస్యలపై డిక్లరేషన్ చేయాలి

తార్నాక, నవంబర్ 15 ప్రభాతవార్త: యూనివర్సిటీల సమస్యలపై డిక్లరేషన్ చేయాలని తెలంగాణ యూనివర్సిటీల జేఏసీ నాయకులు సీమర్ల విజేందర్ రెడ్డి, ఎ. అశోక్, రామలింగయ్య కోరారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఎదుట విధ్యార్థులు,ప్రొఫెసర్లు డిక్లరేషన్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీల జేఏసీ నాయకులు సీమర్ల విజేందర్ రెడ్డి, ఎ. అశోక్, రామలింగయ్య మాట్లాడుతూ యూనివర్సిటీలు, అందులో పనిచేసే ఉద్యోగుల గురించి ఆయా రాజకీయ పార్టీలు తమ సమస్యలపై తమ తమ రాజకీయ మాని ఫెస్టోలో చేర్చాలని కోరారు. యూనివర్సిలల్లో చదివే విద్యార్థులకు ఉచిత విధ్య, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులన్నింటిని రెగ్యులరైజ్ కోర్సులుగా మార్చాలని, వర్సిటీలల్లో రెగ్యులర్, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ప్రొఫెసర్లను రెగ్యులర్ చేయాలని కోరారు. అదేవిదంగా యూనివర్సిటీలల్లో పనిచేస్తున్న పర్మినెంట్ ప్రొఫెసర్లకు, ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీమ్‌లను అమలు చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, 7వ సవరణ పేస్కేల్ బకాయిలను చెల్లించాలని, యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్స్‌ను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎండీ.ఖాన్, ఓంకార్, నాగవేణితో పాటు పలువురు పాల్గొన్నారు.



డిక్లరేషన్ చేయాలని కోరుతూ ఇంజనీరింగ్ కళాశాల ఎదుట విద్యార్థులు,ప్రొఫెసర్లు

## అభివృద్ధిని చూసి అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఓటేయండి

**శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ**

**బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి నియోజకవర్గంలో ముమ్మర ప్రచారం**



బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారంలో శేరిలింగంపల్లి అభ్యర్థి ఆరెకపూడి గాంధీ

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 15 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గత తొమ్మిదిన్నరేళ్ల కాలంలో జరిగిన అభివ ృద్ధిని చూసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటువేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ స్థానిక ప్రజలకు పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి అభివ ృద్ధి కోసం రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 9వేల కోట్ల రూపాయల నిధులతో పనులు చేపట్టామని, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివ ృద్ధిని చూసి శేరిలింగంపల్లి ప్రజలు హ్యాట్రిక్ విజయాన్ని కట్టబెట్టేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్‌రాంగూడలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానికంగా ఉన్న రంగనాథస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజీ కాలనీలో స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డితో కలిసి పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారం కొనసాగిం చారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ ఏ బ్లాక్‌లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి అరెకపూడి గాంధీ కుమారుడు ప ృధ్వీ, కోడలు భార్గవి, కుమార్తె ప్రణీతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సాయంత్రం హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ శాతవాహన కాలనీలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని, తాము చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించి, మరోసారి ఓటువేసి గెలిపించాలని కోరారు. నేడు తెలంగాణ రాష్ట్రం సంక్షే మ పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా ఉందని, ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మరోసారి అధికారంలోకి తీసుకువస్తాయన్నారు. ఆడపిల్ల పుట్టిన దగ్గరి నుంచి పెళ్లి వరకు ఓ పెద్దన్న మాదిరిగా ముఖ్యమంత్రి కెసిఆర్ పేద కుటుంబాలను ఆదుకుంటున్నారని అన్నారు. తెలం గాణ ప్రభుత్వం పేద, మద్య తరగతి ప్రజల కోసం అందజేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిగా అర్హులైన లబ్దిదారులకు అందజేస్తున్నామని తెలిపారు. శేరిలింగంపల్లిలో మరోసారి బిఆర్ఎస్ జెండాను ఎగురవేసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని, అత్యధిక మెజారిటీతో పార్టీని గెలిపించి, ముఖ్యమంత్రికి కానుకగా అందించేందుకు బిఆర్ఎస్ శ్రేణులు సన్నద్ధమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పారీ ్ట నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్రమతతోనే ఊపరితిత్తులు సురక్షితం

**నిమ్స్ పల్మనాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ పరంజ్యోతి**



హైదరాబాద్, నవంబర్ 15,ప్రభాతవార్త: అప్రమత్తంగా ఉంటేనే ఊపిరిత్తితులను సురక్షితంగా ఉంచుకునేందుకు అవకాశం ఉం టుందని నిమ్స్ ఆసుపత్రి ఆల్మనాలజీ విభాగాధిపతి ప్రొఫె సర్ పరంజ్యోతి అన్నారు. అంతర్జాతీయ క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిజీస్ (సిఓపిడి) దినోత్సవం సందర్భంగా బుధవారం ఆసుపత్రిలోని అత్యవసర విభాగం ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గాలి కాలుష్యం, దుమ్ము, ధూళి కారణంగానే ఎంతో మంది ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నట్లు చెప్పారు. గతంతో వృద్ధుల్లో ఈసమస్య ఎక్కువగా ఉంటే..ఇప్పుడు 35నుంచి 40ఏళ్ల వారిలో కూడా పెగుతుందన్నారు. ఈసమస్య ఉన్న ప్రతివందమందిలో 30శాతం మందిలో తీవ్రత ఎక్కువగా ఉందని నివారణకోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. కాలుష్య వాతావరణానికి దూరంగా ఉండటంతోపాటు స్వచ్ఛమైన గానిలిని తీసుకునేలా జాగ్రత్తలు తీసుకుంటే ఈవ్యాధికి దూరంగా ఉండొచ్చునని సూచించారు. ఈకార్యక్రమంలో ఇంఛార్జ్ డీన్ ప్రొఫెసర్ నాగేశ్వర్‌రావు, అసోసియేట్ డీన్ డాక్టర్ సాయిబాబా, ప్రొఫెసర్ పద్మజా, సీనియర్ వైద్యులు,వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## పోటాపోటీగా ప్రచారాలు

**నియోజవర్గాల్లో దూసుకుపోతున్న ప్రధానపార్టీలు**

**హైదరాబాద్ జిల్లాలో బరిలోనిలిచిన 312 మంది అభ్యర్థులు**

**మేడ్చల్ మల్కాజ్‌గిరిలో 126 మంది పోటీ**

**మేడ్చల్‌లో అత్యధికంగా 64మంది స్వతంత్రుల ఉపసంహారణ**

హైదరాబాద్, నవంబరు 15 ప్రభాతవార్త: హైదరాబాద్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా పరిధిలోని 26 నియోజకవర్గాలకు సంబంధించి దాదాపు ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థులను ప్రకటించడం, నామినేషన్‌లు కూడా వేయడంతో ఒక ప్రజాక్షేత్రంలో అభ్యర్థులు తలపడేందుకు ముందుకు వచ్చారు. మరోవైపు ఓటర్లను ఆకర్షించేలా ర్యాలీలు, సభలు, సమావే శాలు, ప్రసంగాలు చేయబోతున్నారు. ఎన్నికలకు మరో 14 రోజుల సమయం మాత్రమే ఉండడం తో, తమనే గెలిపించాలని రాజకీయ పార్టీల అభ్యర్థులు వేడుకుంటున్నారు. ఇక ప్రజాపర్వంలో ఇప్పటికే అధికార బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు రెండు దఫాలుగా ప్రచారం చేసుకున్నారు. కాగా నామినేషన్ల ఉపసంహారణ ముగియడంతో హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో 332 నామినేషన్లకు గానూ 20మంది ఉపసంహారించుకోగా మొత్తం 312మంది బరిలో నిలిచారు. ఇందులో అత్యధికంగా నాంపల్లినుంచి 34మంది బరిలో నిలవగా కంటోన్మెంట్ నుంచి 10మంది బరిలో ఉన్నారు. అలాగే మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని 5నియోజవర్గాల్లో 261 నామినేషన్లు రాగా 64మంది స్వతంత్రులు ఉపసంహారించుకోగా 126మంది బరిలో నిలిచారు. ఇందులో మేడ్చల్ నియోజకవర్గం నుంచి 45మంది స్వంతత్రులు తమ నామినేషన్‌ను ఉపసంహారించుకున్నారు.

### మానవాళికి ధైర్యాన్ని, గమన గమ్యాలను నిర్దేశించే రచనలు చేయాలి

**తెలంగాణ మీడియా అకాడమీ అధ్యక్షుడు అల్లం నారాయణ**

నాంపల్లి, నవంబరు 15 ప్రభాతవార్త : ప్రపంచానికి రచయితలు చాలా అవసరమని, మానవాళికి ధైర్యాన్ని, గమనాన్ని, గమ్యాన్ని నిర్దేశించే విధంగా రచయితలు తమ రచనలు చేయాలని తెలంగాణ మీడియా అకాడమీ అధ్యక్షుడు అల్లం నారాయణ అభిప్రాయపడ్డారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విస్తరణ సేవావిభాగం హైదరాబాద్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో బుధవారం 2021 సంవత్సరానికి తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాల రచయితలకు సాహితీ పురస్కారాల ప్రదానోత్సవం వైభవోపేతంగా జరిగింది.

## మాయమాటలతో మోసం చేసే కాంగ్రెస్, బిజెపీ పార్టీలకు బుద్ధి చెప్పాలి

**మంత్రి తలసాని**

అడ్డగుట్ట, నవంబర్ 15 ప్రభాతవార్త: కల్ల బొల్లి మాటలతో ప్రజలను మోసం చేసే కాంగ్రెస్, బిజెపీ పార్టీలకు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో అమీర్‌పేట్ డివిజన్ బాపూ నగర్‌కు చెందిన యాధిలాల్, అంజద్, కరన్ సింగ్, తరణ్‌ల ఆధ ్వర్యంలో 15 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వారికి బిఆర్ఎస్ కండు వకప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్ర మంలో బాపూనగర్ అధ్యక్షుడు హర్షింగ్ పాల్గొన్నారు.



బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులను అభినందిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

**బిఆర్ఎస్ అభ్యర్థి లాస్యను భారీ మెజార్టీతో గెలిపించాలి : మంత్రి తలసాని**

కంటోన్మెంట్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే సాయన ్న చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన వారంతా బిఆర్ఎస్‌ను గెలిపించాలని రాష్ట్ర మంత్రి,ఎన్నికల ఇన్‌ఛార్జి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బుధవారం బోయిన్‌పల్లిలో కంటోన్మెంట్ అభ్యర్థి లాస్య బిఆర్ఎస్ ముఖ్యనేత లతో కలిసి సమావే శాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ లాస్య విజయానికి కార్యకర్తలు, నాయకులు, మాజీ బోర్డు సభ్యులు,మార్కెట్ యార్డు కమిటీ ప్రతిని ధులు, దేవాలయ కమిటీ ధర్మకర్తలు కృషి చేయాలన్నారు. గురువారం నుంచి ఎన్నికల ప్రచారం ఉధృతంగా చేపట్టాల న్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలే పార్టీకి బలం,బలగమన్నారు. కార్యకర్తలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామన్నారు. గురువారం క్లాసిక్ గార్డెన్‌లో నియోజకవర్గం బూత్ లెవల్ సమావేశం నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి,ఈ నెల 21న నియోజకవర్గంలో చేపట్టనున్న మంత్రి కేటీఆర్ రోడ్‌షో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బిఆర్ ఎస్ అభ్యర్థి లాస్య నందిత బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, బిఆర్ఎస్ సీనియర్ నేత ఎం.ఎన్.శ్రీనివాస్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్, అనిత, లోకనాథం, పి.శ్యామ్,బిఆర్ఎస్ నాయ కులు టీ.ఎన్.శ్రీనివాస్, ఆకుల హరిక్రిష్ణ, నివేదిత, సాయన్న సతీమణి గీత తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌ను హైటెక్‌సిటీకీ దీటుగా అభివృద్ధి చేశాను

**బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్**



శంషాబాద్ మున్సిపల్ బిజెపి మహిళా అధ్యక్షురాలు పరమేశ్వరి నందీశ్వర్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, నవంబర్ 15 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంను హైటెక్‌సిటీకి ధీటుగా అభివృద్ధి చేశానని... చేసిన అభివృద్ధిని చూసి మరోమారు నన్ను ఆశీర్వదించాలని బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ కోరారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్, శంషాబాద్, గండిపేట మండలాల పరిధుల్లో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి జోరుగా ప్రచారం చేశారు. బిజెపి, ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్‌లో చేరారు. వారందరికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి ఫలాలు ప్రతీ గడపకు, గల్లీకి చేరాయన్నారు. గత ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతల్లో చేసి చూపించామని, ఈ సారి మళ్లీ కారు గుర్తుకు ఓట్లేసి తనకు భారీ విజయంను కట్టబెట్టాలని ప్రజలను కోరారు. 2009.లో గండిపేట మండలంలో అన్నీ కుగ్రామాలుగా ఉండేవని, ఇప్పుడు హైటెక్‌సిటీని తలదన్నేలా అభివృద్ధి చెందాయన్నారు. ఈ అభివృద్ధి వెనుకాల సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల శ్రమ, నా కృషి దాగుందన్నారు. మీరిచ్చిన అధికారంతోనే రాజేంద్రనగర్‌ను వేగంగా అభివృద్ధి చేసుకున్నామని, మళ్లీ అవకాశం ఇస్తే మరింత అభివృద్ధిని సాధించి చూపిస్తానని తెలిపారు. సమైక్య పాలన సమయంలో సంక్రాంతి వచ్చిందంటే చాలు మంచినీటి కటకట ఏర్పడేదని, ఇప్పుడు ఇంటింటికి నల్లా కనెక్షన్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయడం జరుగుతుందని, మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్క రించామన్నారు. అలాగే బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, కార్పోరేటర్లు తలారి చంద్రవేఖర్, పద్మావతి పాండు, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, మాలతీ నాగరాజు, పద్మావతి పాపయ్య యాదవ్, సాగర్‌గౌడ్, అస్లాం, నిఖిలా సంగారెడ్డి తదితరులు ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించాలని జోరుగా ప్రచారం చేశారు. నార్సింగిలో మాజీ ఎంపిపి తలారి మల్లేష్, మండల అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, సీనియర్ నేతలు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, గొల్ల నాగేష్ యాదవ్, మేకల ప్రవీణ్ యాదవ్, చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు శివారెడ్డి, పత్తి శ్రీకాంత్, ఉషారాణి, అరుణజ్యోతి, గోపాల సునీత గణేష్, విజిత ప్రశాంత్ యాదవ్ తదితరులు కారు గుర్తుకే ఓట్లు వేయాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు.

## వినోబా భావే చిత్రపటానికి నివాళ్లు



గన్‌ఫౌండ్రి,నవంబర్ 15ప్రభాతవార్త:భూధాన ఉద్యమ నాయ కులు, ఆచార్య వినోభా భావే గొప్ప,జ్ఞాని, గోవుల పరి రక్షణ, ఆర్మనికులు,సామాజిక ఉద్యమ కారుడిగా దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్‌రెడ్డి ఘనంగా శ్లాఘించారు.స్వాతంత్రం వచ్చిన తరువాత 1950లో దేశ వ్యాప్తంగా భూసమ్యను గురి ్తంచి వాటి పరిష్కార దిశంగా భూధాన ఉద్యమాన్ని ప్రారంభించి 44లక్షలఏకరాలను భూస్వాముల నుంచి శాంతియుతంగా సేకరించి పేదలకు వంచిన గొప్ప మానవతవాది అని ప్రస్తుతిం చారు. బుధవారం నాంపల్లిలోని గాంధీజ్ఞాన్ ప్రతిష్టాన్ కార్యాలయంలో ఆచార్య వినోభా భావే వర్ధంతి కార్యక్రమంలో భాగంగా దివంతుడి చిత్రప టానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు ఆర్పించారు. ఈకార ్యక్రమంలో గాంధేయ సంస్థల ప్రతినిధులు ఆచార్య సుబ్రమణ్యంవడ్ల,యానాల ప్రభాకర్‌రెడ్డి, కె.సుబాష్‌చంద్ర, వైశం కర్‌రెడ్డి,కనకదుర్గా,స్వరూప, రాజాసింగ్,ప్రభు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందికి అవగాహన



రాణిగంజ్ బస్ డిపో డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది నుంచి మాట్లాడుతున్న ఏసీపీ శంకర్‌రాజు

బేగంపేట, నవంబరు 15, ప్రభాతవార్త : రోడ్డు బధ్రతపై ముఖ్యంగా డ్రైవర్లు,కండక్టర్లు,మరియూ సిబ్బంది అప్రమ త్తంగా ఉండాలంటూ బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ ఏసీపీ జి.శంకరరాజు రాణిగంజ్ బస్ డిపో డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందికి ఏసీపీ శంకరరాజు అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ శంకరరాజు మాట్లాడుతూ 2022లో మొత్తం 3947 ప్రమాదాలు నమోదయ్యాయన్నారు.హైదరాబాద్‌లో 1031 ప్రమాదాలు జరగ్గా 112మంది మృతి చెందగా,956మంది గాయపడ్డా రని అన్నారు. టీఎస్ ఆర్‌టీసీ బస్సులకు సంబంధిం చిన వివిధ రోడ్డు ప్రమాదాల్లో 21మంది పాదచారుల తో సహా మొత్తం 41మంది మరణించారు. మొత్తం మరణాలలో ఆర్టీసీ బస్సుల ప్రమేయం 13శాతం, సిగ్నల్ జంపింగ్ ,ఓవర్ స్పీడ్ ,డేంజరస్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ అలాగే అనధికార పార్కింగ్ మరియూ అడ్డంకులు వంటి వివిధ ఉల్లంఘనలకు సంబంధించి ట్రాఫిక్ పోలీసులు ఆర్టీసీ బస్సులపై 3909ట్రాఫిక్ ఛలాన్లు జారీ చేసామన్నారు.డ్రైవర్లు, బాధితుల నిర్లక్ష్యం కారణంగా టీఎస్ ఆర్టీసీ బస్సులకు సంబంధించిన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా డ్రైవ ర్లు సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తూ ,ఓవర్ స్పీడ్, డేంజరస్ డ్రైవింగ్ వల్ల యాక్సిడెంట్లు జరుగు తున్నాయన్నారు. దాని వల్ల ప్రజల అమూల్యమైన ప్రాణాలు పోగొట్టు కుంటున్నారని, ఇలాంటి సంఘటనల తో ఆయా కుటుం బాలు విషాదాల్లో మునిగి పోతున్నా యన్నారు. వాహ నాలు అతివేగంగంతో నడపడం మద్యం సేవించి నడపడం ఎప్పుడూ ప్రమాదకరమని అన్నారు. రహదారులపై క్రమశిక్షణగా వ్యవహరించాలన్నారు.మీ రక్షణతో పాటు ఇతరుల రక్షణ పట్ల కూడా జాగ్రత్తగా వ్యవహరించాల న్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మరొక్కసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి

**ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు**




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రజలు పూ ర్తిస్థాయిలో మద్దతు తెలిపి తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరు స్తానని ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధి లోని మూసాపేట్‌లో వివిధ అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు వివరించారు. ఈ సందర్భంగా పలు వురు యువకులు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమానికి ఆకర్షితులై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాజీ కార్పోరేటర్ తూము శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అభివృద్ధ్యే ధ్యేయంగా పనిచేశామని అన్నారు. రెండు సారు ్ల గెలిపించిన ప్రజలు మూడవసారి కూడా గెలిపిస్తే కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి అన్ని నియోజకవర్గాలలో అగ్రగామిగా నిలుపుతానని స్పష్టం చేశారు.

**బోరబండ సైట్ 2లో అయ్యప్ప స్వాముల పూజలకు**

## ముస్తాబయిన్న శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం



యూసుఫ్‌గూడ, నవంబర్ 15, ప్రభాతవార్త : బోరబండ ఎన్ఆర్ఆర్‌పురం సైట్ 2లోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాముల కోసం ఉచితంగా అన్నదాన కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈనెల 16వ తేది నుంచి డిసెంబర్ 1 వ తేది వరకు అయ్యప్ప స్వాములందరికి ప్రతి రోజు పూజలతో పాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ అధ్యక్షులు జి.లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ పూజారులు గోపాల కృష్ణ, ప్రవీణ్, ఆలయ కమిటి సభ్యులు బాలకృష్ణ, కాశీరావు, విజయ్, సత్యనారయణ, తివారి, నాగరాజు, సోమేష్, గోవింద్, శ్రీను, మధు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

**జిటియస్ దేవాలయంలో..** వెంగళరావునగర్ జిటియస్ కాలనీ శ్రీవీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవాలయంలో ఈనెల 16తేది నుంచి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవదాయ ధర్మధాయ శాఖ ఆలయ చైర్మన్ చిన్న రమేష్ తెలిపారు. 16వతేది గురువారం నుండి జనవరి 1వ తేది వరకు నిత్య అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ సాధించింది శూన్యం : సుధీర్‌రెడ్డి

## నిజామాబాదులో చెల్లని రూపాయి హైదరాబాదులో ఎలా చెల్లుతుంది



కార్యక్రమంలో పాల్గొన్న సుధీర్‌రెడ్డి, రామ్మోహన్‌గౌడ్



సుధీర్‌రెడ్డికి మద్దతు పలుకుతున్న సతీష్‌కుమార్‌గౌడ్ తదితరులు

**ఎల్‌బినగర్, నవంబర్ 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సాధించింది ఏమీలేదని డిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్ రెడ్డి విమర్శించారు. 50 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి సాధించలేని అభివృద్ధి భారాస పార్టీ తొమ్మిదిన్నరఏండ్లలో ఎంతో ప్రగతి సాధించిందన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో మన్సూరాబాద్ సహారా రోడ్డు ఏంఈరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఎల్బీనగర్ నియోజకవర్గం బారస పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఏ టు జెడ్ వరకు అన్ని కుంభకోణాలే అని ఆరభించారు. సొంత పార్టీ నాయకుల టిక్కెట్లు అమ్ముకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.దేశ ప్రజల విశ్వాసం పోగొట్టుకున్న కాంగ్రెస్ పార్టీ ఏ ముఖంతో ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ముద్దగొని రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ గడపగడపకు వెళ్లి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు వివరించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మ్యానిఫెస్టో చూసి ప్రతిపక్షాలు జంకుతున్నాయన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు సుధీర్ రెడ్డి పరిష్కరించడం జరిగిందని తెలిపారు.ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని కూడా విజయం సాదించాక పరిష్కారం చేస్తారని తెలిపారు. 24 గంటల కరెంటు ఇచ్చే బారస పార్టీ కావాలా లేక 3 గంటలు కరెంటు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలా కాంగ్రెస్ పార్టీకీ అవకాశం ఇస్తే ప్రజలకు కరెంటు కష్టాలు వస్తాయని అన్నారు. నిజామాబాద్ లో చెల్లని రూపాయి హైదరాబాదులో చెల్లుతుందా అని తెలిపారు. ఓటుకునోటు దొంగ రేవంత్‌రెడ్డి టిక్కెట్లు అమ్ముకుంటు రేటెంత రెడ్డిగా మారాడని అన్నారు. ఇప్పుడు టిక్కెట్లు అమ్ముకునే వ్యక్తి రేపు రాష్టాన్ని అమ్మడనే నమ్మకం ఏమిటి అని అన్నారు. బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి సొంత బంధువుల పొలాలు కబ్జా పెట్టడం వల్ల వారి యొక్క బంధువులే ఆయన మీద దాడి చేయడం నిజం కాదా అన్నారు. ఇంట్లో వారే ఆయనకు ఓట్లు వేయరని, మరి ప్రజల ఓట్లు ఎట్లా వేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, బొగ్గారపు దయానంద్ గుప్తా,మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు. తెలంగాణ శివ స్వాముల అధ్యక్షులు, శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దగొని సతీష్‌కుమార్‌గౌడ్ ఎల్బీనగర్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్ రెడ్డికి మద్దతు తెలిపారు.

# మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



పెద్దఅంబర్‌పేటలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న రంగారెడ్డి కోడలు



కాంగ్రెస్ పార్టీలో చేరిన డబ్బికార్ శ్రీనివాస్ అతని అనుచరులు

**హయత్‌నగర్, నవంబరు 15 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన కోడలు మల్‌రెడ్డి స్నేహరెడ్డి పెద్దఅంబర్‌పేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 6వ వార్డులో కౌన్సిలర్ పసుల రాజేందర్, 8వ వార్డులో కౌన్సిలర్ పండుగుల జయశ్రీ, 9వ వార్డులో చల్లూరి మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పసుమాములలో పార్టీ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు కొత్త పల్లి జైపాల్‌రెడ్డి, కుంట్లూర్‌లో మున్సిపాలిటీ వైస్‌చైర్‌పర్సన్ చామసంపూర్ణ, తట్టిఅన్నారంలో దేవిడి గీతవేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్, ఆయన బందుగణం, పార్టీ నాయకులు మాత్రమే అభివృద్ధి చెందారని, పెద్దఅంబర్‌పేటలో సమస్యలు ఎక్కడివక్కడే ఉన్నాయన్నారు. చేయి గుర్తుకు ఓటువేసి మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

**బిఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ...** తెలంగాణ ఉద్యమకారుడు.. బిఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి.. కెసిఆర్ పేరు పెట్టి పిలిచే నాయకుడు.. డబ్బికార్ శ్రీనివాస్ తాను వేసిన బిఆర్ఎస్ పార్టీ రెబెల్ అభ్యర్థిగా తన నామినేషన్‌ను ఉపసంహరించుకొని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు.. అలాగే తెలంగాణ ఉద్యమకారులను మోసం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలంగాణ ఇచ్చిన పార్టీగా.. తెలంగాణ ఉద్యమకారులకు భవిష్యత్తులో సముచిత స్థానం కల్పించే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు డబ్బికార్ శ్రీనివాస్ ప్రకటించారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం : బండారి లక్ష్మారెడ్డి



బండారి లక్ష్మారెడ్డిని సత్కరిస్తున్న ఉప్పల్ కురుమ సంఘం నేతలు



స్థానిక ప్రజలతో మాట్లాడుతున్న అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, నాచారం, నవంబరు 15 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని హబ్సిగూడ మహేశ్వరినగర్‌లో సీనియర్ సిటిజన్లతో భేటి అయ్యారు. అనంతరం మీర్‌పేట్‌లో విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఉప్పల్ కురుమ సంఘం నేతలలు బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించారు. ఈ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హబ్సిగూడలో సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

**కురుమ సంఘం నేతల మద్దతు...** బీరప్పగడ్డలో కురుమ సంఘం అధ్యక్షుడు గొరిగె ఎల్లయ్య ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో కురుమ కులస్థులకు తగు చేయూత అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి, సీనియర్ సిటిజన్ నేతలు, గొరిగె రమేష్, గోపు సదానంద్, కొంద్రు హనుమంతు, మేకల భాస్కర్‌రెడ్డి, అధ్యక్షుడు వెంకటేష్, బాలకృష్ణ, హమాలి శ్రీనివాస్, గొరిగె ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్దిని చూసి ఓటు వేయండి...బిఎల్ఆర్ ...**

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని ఉప్పల్ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. మల్లాపూర్ డివిజన్‌లోని సూర్యనగర్ కాలనీ, మల్లికార్జుననగర్, బ్యాంక్ కాలనీల్లో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను పంపిణీ చేస్తూ బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సుభాష్‌నగర్ కాలనీకి చెందిన పలువురు స్వచ్ఛందంగా లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బిఎల్ఆర్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఎమ్మెల్యేగా నా భర్తకు అవకాశం ఇవ్వండి : అందెల సతీమణి అండాలు వినతి



భర్తకు మద్దతుగా ప్రచారం చేస్తున్న బిజెపి అభ్యర్థి అందెల సతీమణి అండాలు

**సరూర్‌నగర్, నవంబర్ 15 ప్రభాతవార్త:** మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న అందెల శ్రీరాములును గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి అందెల అండాలు విస్తృతప్రచారం నిర్వహించారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆమె తమ స్వగ్రామం నాదర్‌గుల్‌కు చెందిన బిజెపి కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, ఏనుగు రాంరెడ్డి, శక్తి కేంద్ర ఇంఛార్జులతో కలిసి పదవ డివిజన్ రాగన్నగూడ, కుర్మల్‌గూడ, జెఎన్‌యుఆర్ఎం క్వార్టర్స్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె తన భర్తకు ఈ సారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సంతోష్ ముదిరాజ్, తిరుమతి మహేందర్, వేములకొండ నరహరిచారి, నిమ్మల రవికాంత్‌గౌడ్, ఎడ్ల శ్రీశైలం, భాస్కర్, ఎ.వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల బరిలో 32 మంది అభ్యర్థులు

**ఉప్పల్, నవంబరు 10 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది.ఎన్నికల అధికారి అభిషేక్ అగస్త్య ఆధ్వర్యంలో ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో నామినేషన్లకు ఏర్పాట్లు చేయగా, బుధవారంతో ఉపసంహరణ గడువు ముగిసింది. మొత్తం 34 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, వీరిలో బుధవారం ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు తమనామినేషన్లు ఉపసంహరించుకోగా, బరిలో 32 మంది అభ్యర్థులు నిలిచినట్లు ఎన్నికల అధికారి అభిషేక్ అగస్త్య, తహసీల్దార్ వెంకట నరసింహారెడ్డి తెలిపారు. ఇండిపెండెంట్లుగా బరిలోకి దిగిన రాథోడ్ రవీందర్ నాయక్, విశాల్‌రాజ్‌లను బుధవారం తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారని అధికారులు తెలిపారు. దీంతో మొత్తం 32 మంది బరిలో ఉంటారని తెలిపారు. 16 మంది అభ్యర్థులకు ఒక ఈవిఎం చొప్పున ఏర్పాటు చేయాల్సి ఉంది. దీంతో నోటాతో కలిపి మూడు మిషన్లు పెట్టాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తామని, నిబంధనల ప్రచారం అభ్యర్థులు నడుచుకోవాలని అధికారులు కోరారు.

## ఈ నెల 17న ప్రభుత్వ మెగా జాబ్‌మేళా..

**నేరెడ్‌మెట్, నవంబర్ 15 ప్రభాతవార్త :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మ్యాజిక్ బస్ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 17వతేదీన నేరెడ్‌మెట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శైలజ పేర్కొన్నారు. టెక్ మహింద్రా, జెన్‌పాక్ట్, బిపిఓసి, హెచ్ఆర్ హెచ్‌నెక్స్ తదితర సంస్థలు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత పత్రాలతో కళాశాలలో పాల్గొనాలని సూచించారు. ఇతర వివరాల కోసం 9949055604,9161363897నెంబర్లను సంప్రదించాలని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బిఆర్ఎస్ గెలవాలి.. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలి : మంత్రి



ప్రచారంలో ప్రసంగిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి



సబితాఇంద్రారెడ్డి సమక్షంలో చేరిన బిజెపి నాయకులు

**సరూర్‌నగర్, ఎల్‌బినగర్, నవంబర్ 15 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమం కొనసాగాలంటే బిఆర్ఎస్‌కే ఓటెయ్యాలని నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. బుధవారం ఆమె నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో అభివృద్ధి గడచిన ఐదు సంవత్సరాల కాలంలో జరిగిందని స్పష్టం చేశారు. సిఎం కెసిఆర్, పురపాలక శాఖమంత్రి కెటిఆర్‌ల సహకారంతో వందలాది కోట్ల నిధులను తెచ్చి అభివృద్ధి చేశామని ఆమె వెల్లడించారు. నియోజకవర్గంలో చేయాల్సిన అభివృద్ధి పను లు ఇంకా ఉన్నాయనీ అదే విధంగా అసంపూర్తి పనులను పూర్తి చేయాల్సి ఉందని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమం కొనసా గాలంటే ఈ ఎన్నికల్లో తనను గెలిపించాలని ఆమె కోరారు.

**ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని ప్రారంభించిన కౌశిక్‌రెడ్డి...** బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడలో నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని యువ నాయకుడు పట్లోళ్ళ కౌశిక్‌రెడ్డి ప్రారంభించారు. స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పార్టీ కార్యాలయం ప్రారంభించి మాట్లాడుతూ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న సబితమ్మను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామిడి రాంరెడ్డి, సంరెడ్డి వెంకట్‌రెడ్డి, ముత్యాల కృష్ణ, ఏనుగు రాంరెడ్డి, కుంచె నాగేందర్‌గౌడ్, కొంతం రోహిత్‌రెడ్డి, మల్గారి శ్రీపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**యువజన సంక్షేమానికి పెద్దపీట : మంత్రి సబిత...** సిఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు వస్తున్నారని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆర్కెపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ ఫేస్ 1కు చెందిన బీజేపీ యువ మోర్చా నాయకులు సబితాఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, యువనేత కార్తీక్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మహేశ్వరంలో బిఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న సబితా ఇంద్రారెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ వారి గెలుపును కాంక్షిస్తూ బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు.

# సేవకునిగా వచ్చా.. ఎమ్మెల్యేగా గెలిపించండి : కెఎల్ఆర్



పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి



ప్రచారం నిర్వహిస్తున్న లక్ష్మారెడ్డి సతీమణి విజయలక్ష్మి

**సరూర్‌నగర్, నవంబర్ 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వాలని ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఓటర్లను కోరారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అధోగతి అయ్యిందనీ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి పాలకులు తీసుకెళ్ళారని అన్నారు. ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే సోనియా ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను అమలు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రూ. 500లకే వంట గ్యాస్ సిలిండర్లను అందిస్తామనీ, గత కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాలకు ఇచ్చిన భూములకు రిజిస్ట్రేషన్లు చేస్తామని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గానికి సేవకునిగా వచ్చిన తనను ఆదరించి గెలిపిస్తే ప్రజల సంక్షేమానికి కృషి చేసి సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చూస్తానని ఆయన అన్నారు.

**సరూర్‌నగర్‌లో లక్ష్మారెడ్డి సతీమణి విజయలక్ష్మి కాంగ్రెస్ విస్తృత ప్రచారం**

**ఎల్‌బినగర్, నవంబరు 15 ప్రభాతవార్త:** సరూర్‌నగర్ డివిజన్‌లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శాసన సభ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతుగా లక్ష్మీనగర్‌కాలనీలో బుధవారం గడపగడపకు కాంగ్రెస్, ఇంటింటికీ ఆరు గ్యారంటీ కార్డ్ హామీలతో కెఎల్ఆర్ సతీమణి విజయలక్ష్మి ప్రచారం నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి ఆదేశాలమేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు గట్ల రవీంద్ర(హైటెక్ రామ్) ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి శ్రీనివాస్‌రెడ్డి గృహం నుండి కెఎల్ఆర్ సతీమణి విజయలక్ష్మి ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి బొట్టు పెడుతూ ఓటర్లను హస్తం గుర్తుకు ఓటేయమని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏవి.రావు, ఆనంద్ కుమార్, నిర్మల పాపిరెడ్డి, సుశీల, రవళి, నాగేశ్వరరావు, సందీప్, నాని, నితిన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం : మధుయాష్కీగౌడ్



చాడవెంకట్‌రెడ్డితో కలిసి పాదయాత్ర చేస్తున్న మధుయాష్కి



దివ్యాంగుల సమస్యలు తెలుసుకుంటున్న మధుయాష్కీ గౌడ్

**సైదాబాద్, హయత్‌నగర్, నవంబరు 15 ప్రభాతవార్త:** ఎల్‌బినగర్ సమ్మిళిత అభివృద్ధే తన ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ అన్నారు. చంపాపేట డివిజన్‌లో పాదయాత్ర నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఎల్‌బినగర్ అభివృద్ధే తన లక్ష్యమన్నారు. జాతీయ స్థాయి నాయకుడిగా ప్రభుత్వ నిధులే కాకుండా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నుంచి కూడా నిధులు తీసుకువస్తానని, రాష్ట్రంలో మరే నియోజకవర్గానికి రానన్ని నిధులు ఎల్‌బినగర్‌కు తీసుకువస్తానన్నారు. ఫ్లైఓవర్లు చూపుతూ గ్రాఫిక్స్‌తో బిఆర్ఎస్ నాయకులు జిమ్మిక్కులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. నియోజకవర్గంలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య ఉందని, గెలిచిన నెలరోజుల్లో యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతామన్నారు. బస్తీ దవఖానాలకు సుస్తీ చేసిందని, సరైన సిబ్బంది, సౌకర్యాలు లేవని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కన్వీనర్ మిద్దెల జితేందర్, చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి, నాయకులు గోపాల్ ముదిరాజ్, ప్రవీణ్, గౌని అనసూయ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**హయత్‌నగర్ డివిజన్‌లో...** హయత్‌నగర్ డివిజన్ పరిధి మదర్‌డెయిరీ సమీపంలోని శుభోదయ కాలనీనుంచి బుధవారం 8వ రోజున మనకోసం మధన్న పాదయాత్రను కొనసాగించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి ఆయనకు మద్ధతుగా పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ... ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, తన ఇంటిపై అర్ధరాత్రి అధికార పక్షం పోలీసులతో దాడులు చేయించడం సిగ్గుచేటన్నారు. ఓటమి భయంతోనే తనపై దాడులుచేయిస్తున్నరని ఆరోపించారు. తనకు మద్ధతు తెలపడానికి వచ్చిన సీపీఐ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దాడులతో ఎవరూ భయపడవద్దని తాను న్యాయవాదినని... తనకు ప్రజలకు ఎలా న్యాయం చేయాలో తెలుసన్నారు. బెదిరిస్తే ఎదురించడం కూడా తెలుసన్నారు. హయత్‌నగర్ గ్రామంలో పుట్టిన నాకు ఈగడ్డరుణం తీర్చుకునే అవకాశం లభించిందని, చేయి గుర్తుకు ఓటువేసి తనను గెలిపిస్తే పాలకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జి శ్రీనివాస్, సుజాతారెడ్డి, గజ్జి భాస్కర్, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, చరణ్‌రెడ్డి, నర్సింహ, పవన, టీజెఎస్ పల్లెనయ్, రంగారెడ్డి పాల్గొన్నారు.

## 48 మంది అభ్యర్థులు పోటీ - 9 మంది అభ్యర్థులు తమ నామినేషన్ల ఉపసంహరణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి పంకజ

**ఎల్‌బినగర్, నవంబరు 15 ప్రభాతవార్త:** శాసనసభఎన్నికల నేపథ్యంలో ఎల్‌బి నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బుధవారం పోటీలో ఉన్న తొమ్మిది మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఎల్బీనగర్ శాసన సభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పంకజ తెలిపారు. బుధవారం ఎల్బీనగర్ ఎన్నికల కార్యాలయంలో నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం జరిగింది. ఎన్నికలలో పోటీ చేసేందుకు నియోజకవర్గంలో 57 మంది అభ్యర్థుల నామినేషన్లను అధికారులు పరిగణలోకి తీసుకున్నారు. 9 మంది అభ్యర్థులు అన్ని సెట్ల నామినేషన్లు ఉపసంహరించుకున్నారని 48 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారని పంకజ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులు ప్రశాంత్ పోతుగంటి, సామ రంగారెడ్డి, ఎస్.తిరుమల్‌రెడ్డి, పెండ్యాల వినోద్‌కుమార్, చింతా కళ్యాణ్ కుమార్, బీరం నాగార్జున, నల్లమడుగు శోభారాణి, సామ దేవేందర్‌రెడ్డి, కొమిరెల్లి రాజిరెడ్డిలు తమ నామినేషన్లను ఉపరసంహరించుకున్నారని వివరించారు. అదేవిధంగా ఎల్‌బినగర్ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు గుర్తులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకుడు రామ్‌కుమార్ సథురప్పన్, ఈఆర్వో రవీందర్‌కుమార్ పాల్గొన్నారు.

## బిజెపితోనే మహిళా సాధికారత : సామ



ఎన్నికల ప్రచారంలో భాగంగా దోష వేస్తున్న సామ రంగారెడ్డి

**ఎల్‌బినగర్, నవంబరు 15 ప్రభాతవార్త:** మహిళా సాధికారత, మహిళలకు రాజ్యాధికారం విషయంలో బీజేపీకి ఉన్న చిత్తశుద్ధి మరే రాజకీయ పార్టీకి లేదని ఎల్‌బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్‌తో కలసి బుధవారం నాగోల్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి మహిళా సాధికారత దిశగా పయనిస్తోందన్నారు. మహిళలు రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటే యావత్ దేశం వసుధైక కుటుంబంగా మారుతుందన్నారు. మహిళలు, దళితులు, బీసీల పట్ల బిజెపికి సరైన చిత్తశుద్ధి ఉందన్నారు. చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్, ట్రిపుల్ తలాక్ రద్దు, ఎస్సీ వర్గీకరణకు కమిటీ, బీసీ ముఖ్యమంత్రి వంటివి బీజేపీ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఒకప్పుడు ఉగ్రవాదంతో తల్లడిల్లిన దేశ ప్రజలు మోడి ప్రధాని అయినప్పటినుంచి ప్రశాంతంగా ఉంటున్నారనే విషయం ప్రతీ భారతీయుడు గుర్తించాలన్నారు. గత 16 ఏళ్లుగా మనలో ఒకడిగా ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకున్న సామ రంగారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మహిళలదే అని నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్‌యాదవ్ అన్నారు.కార్యక్రమంలో నాయకులు బద్దం బాలకృష్ణగౌడ్, శ్యామల, పాల్వాయి సంజీవరెడ్డి, రామకృష్ణ, గణేష్, రాజు, బూత్, శక్తి కేంద్రం ఇన్‌చార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.